సంపుటి :02 సంచిక :108 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

Voice of the people

www.aksharadarbar.com

సోమవారం 16 , జూన్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 27

గరిష్టం : 34



## పేదల ఆత్మగౌరవ ప్రతిక సొంత ఇల్లు

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి సురేఖ
- నగర మేయర్, కలెక్టర్, బల్దియా కమిషనర్, మాజీ ఎమ్మెల్సీతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాల అందజేత

04

## కక్కుర్తి

- ఏసీబీ వలలో డీఈవో, జూనియర్ అసిస్టెంట్
- రూ.15 వేలు తీసుకుంటూ డీఈవో, రూ.5 వేలు పుచ్చుకుంటూ జూనియర్ అసిస్టెంట్ అడ్డంగా బుక్



02

# డీఏపీ పక్కదారి

### ఇటీవల ఉమ్మడి జిల్లాకు స్పిక్ డీఏపీ నిల్వల కేటాయింపు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో హోల్ సేల్ ఎరువుల డీలర్లు కొందరు అధిక లాభాలు గడించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకుని మాఫియాలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణ ఉంది. ఏటా ప్రతి సీజన్ లో ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఎరువుల విక్రయాల్లో ఎమ్మార్పీ అమలును ఉల్లంఘిస్తున్నారు. డిమాండ్ ను బట్టి ధర పెంచి అమ్ముతున్నారు. కొన్ని సందర్భాల్లో జిల్లాకు కేటాయించిన ఎరువులను పక్కదారి పట్టిస్తున్నారు. లాభార్జన కోసం ఇతర జిల్లాలకు తరలిస్తూ ఇక్కడి రైతులకు దక్కకుండా చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిస్తున్న వీరి దందాను అడ్డుకోవాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు చూసి చూడనట్లు నడుచుకుంటు న్నారు. అంతేకాదు వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతుందనే ఫిర్యాదులు కూడా లేకపోలేదు. తాజాగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు వచ్చిన స్పిక్ డీఏపీ నిల్వల నుంచి సుమారు 500 టన్నులను డీలర్లు పక్కదారి పట్టించినట్లు తెలిసింది. ఇక్కడి రైతులకు విక్రయించాల్సిన దీన్ని లాభం కోసం ఇతర జిల్లాలకు అమ్మినట్లు సమాచారం. సీజన్ ఆరంభంలోనే ఇలా జరగటం సర్వత్రా చర్చనీయాంశమైంది.

- అక్షరదర్బార్, వరంగల్

- సుమారు 500 టన్నుల డీఏపీ ఇతర జిల్లాలకు అమ్మకం?
- ఎమ్మార్పీ రూ.1,350 కలిగిన బస్తాను రూ.1,450కుపైగా విక్రయం
- అధిక లాభాలు గడించడమే లక్ష్యంగా కొందరు హోల్ సేల్ డీలర్ల దందా
- ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులకు దక్కని స్పిక్ డీఏపీ
- లోపించిన వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ!

03






- 'రైతు నేస్తం' ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
- రేపటి నుంచి ఖాతాల్లో జమ : డిప్యూటీ సీఎం భట్టి

03

# అందరికీ ఒకేసారి 'రైతుభరోసా'

ఎకరాలతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరి బ్యాంకు ఖాతాల్లో ఒకేసారి రైతుభరోసా సొమ్ము జమ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన ప్రతిష్ఠాత్మకంగా 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'రైతునేస్తం' కార్యక్రమాల్లో ఇప్పటివరకు 6.35 లక్షల మంది రైతులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 566 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఉండగా, ఇవి కాక మరో 1,034 వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సౌకర్యాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం 1,500 మంది రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అంతకుమందు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క 17వ (మంగళవారం) నుంచి రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున జమ చేస్తామని ప్రకటించారు. తొమ్మిది రోజుల్లోపు ప్రక్రియ పూర్తి చేస్తామని తేల్చి చెప్పారు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

## 30 సార్లైనా విచారణకు వస్తా!

- హామీల అమలు చేతకాకనే బీఆర్ఎస్ నేతలపై కేసులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఏసీబీ విచారణ సందర్భంగా మీడియా సమావేశం
- అరెస్టు చేసినా వెనుదిరిగేది లేదు..
- జైలుకు వెళ్లాల్సినా వెనుకాడం..

04





## భట్టి రాకకు సన్నాహాలు

04

- మంగళవారం భూపాలపల్లి జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన
- ఎమ్మెల్యే జీఎస్సార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



# అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హను మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు, సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, పోలీస్, సాగునీటిపారుదల, ఆర్ అండ్ బీ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, వ్యవసాయ శాఖ, మైన్స్, కోశాధికారి, తదితర శాఖలకు సంబంధించి 145 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమ కొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, సీపీఓ సత్యనారాయణరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

- **భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
- **లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల అందజేత**



అక్షర దర్బార్, రేగొండ: పేదలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు.ఈ మేరకు సోమవార కొత్తపల్లిగోరి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. కొత్తపల్లిగోరి మండల కేంద్రంతో పాటు సుల్తాన్ పూర్, వెంకటేశ్వర్లపల్లి, కోన రావుపేట, కొత్తపల్లి(కే), నిజాంపల్లి, రాజక్కపల్లి, చిన్న కోడెపాక గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో భాగంగా వేంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడైన పాలకుర్తి తిరుపతి స్వప్న ల ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, మట్టి తీసి నిర్మాణ పనులను మొదలుపెట్టారు. అనంతరం సుల్తాన్ పూర్, కొత్తపల్లి(కే) గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థా పన చేశారు. రాజక్కపల్లి, చిన్నకోడెపాక గ్రామాలల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాప నలు, ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తపల్లిగోరి లో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అంటున్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారద ర్శకంగా అమలు చేయాలని, లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.పార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నా మని ఎమ్మెల్యే అన్నారు.

### భావితరాలకు స్ఫూర్తి అంబేద్కర్

కొత్తపల్లిగోరి మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో డీఎంఎఫ్టి నిధులు రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మన దేశాన్ని రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాగించడానికి అంబేద్కర్ రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచం లోనే అత్యుత్తమైందని ప్రజాస్వామ్య దేశంగా భారత్ పరిఢవిల్లుతోందని, అణగారిన వర్గాలకు హక్కులు కల్పించిన ప్రదాత అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికా రులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

# కక్కుర్తి..

- **ఏసీబీ వలలో డీఈవో, జూనియర్ అసిస్టెంట్**
- **రూ.15 వేలు తీసుకుంటూ డీఈవో, రూ.5 వేలు పుచ్చుకుంటూ జూనియర్ అసిస్టెంట్ అడ్డంగా బుక్**

అక్షరదర్బార్, ములుగు: ఆదర్శంగా ఉండాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి కక్కుర్తి పడ్డాడు. రోడ్డు ప్రమాదంలో గాయపడి సెలవుపై వెళ్లొచ్చిన ఓ టీచర్ ను లంచం కోసం వేధింపులకు గురిచేశాడు. లంచం ఇవ్వనిదే పని చేసేది లేదని డిమాండ్ చేసిన సదరు జిల్లా విద్యాశాఖ అధికారిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం డీఈవోతోపాటు జూనియర్ అసిస్టెంట్ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి చిక్కారు. వివ రాల్లోకి వెళితే... ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచే స్తున్న ఒకరు 2024 ఫిబ్రవరి నెలలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. గత అక్టోబర్ వరకు ఆయన సిక్ లీవ్ తీసుకుని రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. సిక్ పీరియడ్ తర్వాత అక్టోబర్ 1న లక్ష్మీపురం పాఠశాలలో రిపోర్టు చేయగా డీఈఓ కార్యాలయా నికి సరెండర్ చేసినట్లు హెడ్ మాస్టర్ వెల్లడించారు. దీంతో సదరు టీచరు ములుగులోని డీఈఓ కార్యాలయంలో జాయిన్ కాగా ఆయనకు రీపోస్టింగ్ ఆర్డర్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ డీఈవో జి పాణిని చొరవ తీసుకోలేదు. రీ పోస్టింగ్ ఆర్డర్ కావాలంటే రూ.20 వేల లంచం ఇవ్వాలని డీఈఓ పాణిని డిమాండ్ చేయగా ఈ ఆర్డర్ ప్రిపేరు చేసేందుకు ఎస్టాబ్లి ష్మెంట్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ దిలీప్ రూ.5 వేలు లంచం అడిగాడు. అంత మొత్తంలో డబ్బు ఇచ్చుకోలేనని, తనకు జీతం కూడా రావటం లేదని టీచర్ డీఈఓను వేడుకు న్నారు. అయినా డీఈవో ససేమిరా అనడంతో బాధిత టీచర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం డీఈఓ కార్యాలయంలో సదరు టీచర్ నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా డీఈవో పాణిని, రూ.5 వేలు లంచం తీసు కుంటుండగా జూనియర్ అసిస్టెంట్ దిలీప్ ను ఏసీబీ అధికా రులు పట్టుకున్నారు. ఏసీబీ వరంగల్ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో ఇద్దరిని అరెస్టు చేశారు.




# 18న చిట్యాల మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలు ఈనెల 18న చిట్యాల ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కన్వీనర్ కొడెపాక రఘుపతి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న (హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలు) చిట్యాల మండలంలో ఉన్న బాల బాలికలు క్రీడా పాఠశా లలో 4వ తరగతి అడ్మిషన్ కొరకు 1 - 9 - 2016 నుండి 31 - 08 - 2017 మధ్యలో జన్మించిన బాల బాలికలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రీడా పాఠశాలలలో అడ్మిషన్ కొరకు చిట్యాల ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ఉదయం 9 గంటలకు ఎంపికలు జరుగుతాయని తెలపడం జరిగింది ఇది క్రీడల్లో రాణించాలనుకునే వారికి ఒక సువర్ణ అవకాశంగా తీసుకోవాలని అన్నారు. ఈ క్రీడా పాఠశాలల అడ్మిషన్ల ఎంపికలో షటిల్ రన్, మెడిసిన్ బాల్, వర్టికల్ జంప్, 800 మీటర్ల పరుగు, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఎత్తు, బరువు విభాగాలలో పరీక్షలు నిర్వహించి ఎంపికలు చేస్తామని కోఆర్డినేటర్ సూదం సాంబమూర్తి తెలిపారు. పాల్గొనే విద్యార్థులు బర్త్, స్టడీ సర్టిఫికెట్లు తీసుకరావాలని, వివరాలకు 9966992295 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.రెండు లక్షల విరాళం

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం నవాబుపేట గ్రామం లో నిర్మాణంలో వున్న శివ పంచాయతన ఆంజనేయ స్వామి ఆల యానికి శ్రీ&శ్రీమతి పాశికంటి రాజేందర్ వనమాల దంపతులు రూ.200116 అక్షరాల రెండు లక్షలు విరాళం గా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గుడి చైర్మన్ రత్నాకర్ రెడ్డి గారు, కమిటీ సభ్యులు కొక్కుల సారంగం,చెక్క నర్సయ్య, మండల రాఘ వరెడ్డి, గ్రామస్తులు అమరేందర్ రెడ్డి, ఒడెలు, కత్తెరసాల రాజయ్య, సాంబయ్య, అనగాని రాజయ్య పాల్గొన్నారు.



# అందరికీ ఒకేసారి 'రైతుభరోసా'

- 'రైతు నేస్తం' ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- రేపటి నుంచి ఖాతాల్లో జమ : డిప్యూటీ సీఎం భట్టి

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ఎకరాలతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరి బ్యాంకు ఖాతాల్లో ఒకేసారి రైతుభరోసా సొమ్ము జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన ప్రతిష్ఠాత్మకంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతు నేస్తం కార్యక్రమాల్లో ఇప్పటివరకు 6.35 లక్షల మంది రైతులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 566 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఉండగా, ఇవి కాక మరో 1,034 వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సౌకర్యాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం 1,500 మంది రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అంతకముందు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క 17వ (మంగళవారం) నుంచి రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున జమ చేస్తామని ప్రకటించారు. తొమ్మిది రోజుల్లోపు ప్రక్రియ పూర్తి చేస్తామని తేల్చి చెప్పారు.

**- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోనే..**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోనే రాష్ట్రప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతుభరోసా సొమ్ము జమ చేస్తున్నదనేది సుస్పష్టం. రైతుభరోసాతో పాటు రాష్ట్రప్రభుత్వం హైదరాబాద్ లోని పాతబస్తీ మెట్రో కనెక్టివిటీ ప్రాజెక్ట్ కు రూ.125 కోట్లు మంజూరు చేసింది.ప్రాజెక్ట్ కు సర్కార్ 2025 బడ్జెట్ లో రూ.500 కోట్లు కేటాయించగా, వాటిలో రూ.125 కోట్లకు పరిపాలనా అనుమతులు జారీ చేసింది. అలాగే వేములవాడ పట్టణాభివృద్ధి కూడా రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.



# డీఏపీ పక్కదారి

- ఇటీవల ఉమ్మడి జిల్లాకు స్పిక్ డీఏపీ నిల్వల కేటాయింపు
- సుమారు 500 టన్నుల డీఏపీ ఇతర జిల్లాలకు అమ్మకం?
- ఎమ్మార్పీ రూ.1,350 కలిగిన బస్తాను రూ.1,450కుపైగా విక్రయం
- అధిక లాభాలు గడించడమే లక్ష్యంగా కొందరు హోల్ సేల్ డీలర్ల దందా
- ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులకు దక్కని స్పిక్ డీఏపీ
- లోపించిన వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ!



**అక్షరదర్బార్, వరంగల్ :**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో హోల్ సేల్ ఎరువుల డీలర్లు కొందరు అధిక లాభాలు గడించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకుని మాఫియాలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణ ఉంది. ఏటా ప్రతి సీజన్ లో ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఎరువుల విక్రయాల్లో ఎమ్మార్పీ అమలును ఉల్లంఘిస్తున్నారు. డిమాండ్ ను బట్టి ధర పెంచి అమ్ముతున్నారు. కొన్ని సందర్భాల్లో జిల్లాకు కేటాయించిన ఎరువులను పక్కదారి పట్టిస్తున్నారు. లాభార్జన కోసం ఇతర జిల్లాలకు తరలిస్తూ ఇక్కడి రైతులకు దక్కకుండా చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిస్తున్న వీరి దందాను అడ్డుకోవాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు చూసి చూడనట్లు నడుచుకుంటున్నారు. అంతేకాదు వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతుందనే ఫిర్యాదులు కూడా లేకపోలేదు. తాజాగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు వచ్చిన స్పిక్ డీఏపీ నిల్వల నుంచి సుమారు 500 టన్నులను డీలర్లు పక్కదారి పట్టించినట్లు తెలిసింది. ఇక్కడి రైతులకు విక్రయించాల్సిన దీన్ని లాభం కోసం ఇతర జిల్లాలకు అమ్మినట్లు సమాచారం. సీజన్ ఆరంభంలోనే ఇలా జరగటం సర్వత్రా చర్చనీయాంశమైంది.

**- జరిగిందేమిటి?**

**ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభం కావటం, కాస్త ముందుగానే వర్షాలు కురవడంతో రైతులు పంటల సాగు చేపట్టారు. ఈ క్రమంలో రైతులకు డీఏపీ ఎరువులను అందుబాటులోకి తెచ్చేందుకు స్పిక్ కంపెనీకి చెందిన డీఏపీ నిల్వలు 15 రోజుల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చేరుకున్నాయి. ఈ నిల్వలను ఉమ్మడి జిల్లా రైతులకే విక్రయించాల్సి ఉండగా వీటిని పొందిన హోల్ సేల్ డీలర్లు అధిక లాభాల కోసం పొరుగున ఉన్న ఇతర జిల్లాలకు విక్రయించినట్లు తెలిసింది. ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లాకు వచ్చిన స్పిక్ డీఏపీ నిల్వల నుంచి సుమారు 500 టన్నులు పొరుగున ఉన్న ఆదిలాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ తదితర ప్రాంతాలకు తరలిపోయినట్లు తెలిసింది. ఒక్కో 50 కిలోల స్పిక్ డీఏపీ బస్తా ఎమ్మార్పీ రూ.1350 ఉంది. అయితే ఇక్కడ ఎమ్మార్పీకి అమ్మితే అధిక లాభాలు ఉండవని భావించిన డీలర్లు 500 టన్నుల స్పిక్ డీఏపీని ఒక్కో బస్తాకు రూ.1450 నుంచి రూ.1500 వరకు నిబంధనలకు విరుద్ధంగా ఇతర జిల్లాలకు విక్రయించినట్లు సమాచారం. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులకు స్పిక్ డీఏపీ దక్కకుండా పోయింది.**

**- పర్యవేక్షణ లోపం**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎరువుల అమ్మకాలపై వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపించిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగానే తాజాగా సుమారు 500 టన్నుల స్పిక్ డీఏపీ నిల్వలు ఉమ్మడి వరంగల్ జిల్లా దాటి ఇతర జిల్లాలకు వెళ్లాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అమ్మాల్సిన సదరు సుమారు 500 టన్నుల స్పిక్ డీఏపీని డీలర్లు ఇతర జిల్లాలకు తరలించి పది రోజులు గడిచినా ఇప్పటివరకు వ్యవసాయ శాఖ తీసుకున్న చర్యలు శూన్యం. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్న తెరపైకి వచ్చింది. ఆయా కంపెనీ జిల్లాకు ఎన్ని టన్నులు కేటాయిస్తుంది?, అందులో నుంచి ఏ డీలర్ కు ఎంత చేరుతుంది?, తర్వాత అది ఎక్కడికి వెళ్తుంది?, స్థానిక రైతులకు అందుతుందా? లేదా? అనేది వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చూడటం లేదు అనేది మరోసారి స్పష్టమైంది. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి డీఏపీని పక్కదారి పట్టించిన బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. సరుకులను రవాణా చేసే ఇక్కడి లారీ అసోసియేషన్స్ రికార్డులు, తద్వారా టోల్గేట్ల సీసీ ఫుటేజ్ లను పరిశీలిస్తే పక్కదారి పట్టిన 500 టన్నుల డీఏపి ఎక్కడికి వెళ్లిందనేది వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# తనుగుల అంబేద్కర్ కు బీజేపీ నేతల పరామర్శ

అక్షర దర్బార్,నర్సంపేట #నర్సంపేట రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు తునుగుల అంబేద్కర్ ఇటీవల ఓ ప్రమాదంలో గాయం పడగా సోమవారం వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంటా రవికుమార్ నర్సంపేట బిజెపి నాయకులతో కలిసి పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, గడల కుమార్, బిజెపి నాయకులు కట్ల రామచంద్రా రెడ్డి, నియోజకవర్గ మండల అధ్యక్షులు సందీప్, నాయిని అశోక్, రాధరపు అశోక్, జూలూరు మనీష్, అచ్చ దయాకర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, మురహరి విజయ్, ఎర్ర రాజు పాల్గొన్నారు



# ఆర్మీ జవాన్ కు సన్మానం

అక్షర దర్బార్, కేసముద్రం : ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న ఆర్మీ జవాన్ ను టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జెనిగల మురళి ఆర్మీ జవాన్ ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్నాడని తెలిపారు. దాయాది దేశానికి ఇండియన్ ఆర్మీ చుక్కలు చూపించిందన్నారు. ఆపరేషన్ సిందూర్ తో ఉగ్ర స్థావరాలను పేల్చి విజయకేతనం ఎగురవేశారని కొనియాడారు. సైనికుడికి సన్మానం చేస్తే దేశానికి చేసినట్లేనని సెలవులపై వచ్చిన ఆర్మీ జవాన్ మురళికి సన్మానం చేయడం ఆనందకరమన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు గాజుల రవి, కూన శ్రీను, రవిచంద్ర, దామోదర్, జగన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: తమతో పాటు కలిసి చదువుకున్న మిత్రుడికి ఆర్థిక సహాయం అందించారు తోటి స్నేహితులు. మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన అచ్చ మహేందర్ తండ్రి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, మహేందర్ తో కలిసి చదివిన పదో తరగతి 2005 బ్యాచ్ కు స్నేహితులు మిత్రుడికి రూ.20వేల నగదు అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో వైనాల మహేందర్, బల్తా రాజు, ముస్కా రాజ్ కుమార్, నా మని కృష్ణమోహన్, కత్తి రాజు, మ్యాదరి రాజేందర్, పావుశెట్టి అశోక్, రత్న చిరంజీవి, బొడ్డుపల్లి సతీష్, అచ్చ రాజయ్య, గాలి సుధాకర్, కో డిమాల శ్రీనివాస్, మంగళంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మరిపెడలో డ్రగ్ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

**- అక్షర్‌దర్బార్ కథనానికి స్పందన**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో కొనసాగుతున్న మెడికల్ దుకాణదారుల దందాపై శనివారం 'అక్షర దర్బార్' పత్రికలో 'మరిపెడలో మెడికల్ మాఫియా' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లావైద్యారోగ్యశాఖలో కదలిక వచ్చింది. సోమవారం ఈ మేరకు మహబూబాబాద్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉమారాణి మరిపెడ మండల కేంద్రంలో పలు



మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. అయితే.. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కొన్ని షాపులనే తనిఖీ చేశారని, నిబంధనలు పాటించడం లేదనే షాపుల యాజమానుల జోలికి ఆమె వెళ్లలేదని స్థానికంగా వార్తలు వినిపిస్తున్నాయి. ప్రతి షాపును తనిఖీ చేసి ఉంటే బాగుండేదనే అభిప్రాయం స్థానిక ప్రజానీకం నుంచి వ్యక్తమవుతున్నది.

# నూతన దంపతులను ఆశీర్వదించిన 'సోదా'

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన మహమ్మద్ అంజద్ పాషా - సహనసుల్తానాల విందు పరకాల పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ లో జరగగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వారితో పాటు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, సమన్వయ కమిటీ సభ్యులు ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.







# భట్టి రాకకు సన్నాహాలు

- **మంగళ వారం భూపాలపల్లి జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన**
- **ఎమ్మెల్యే జీఎస్సార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

అక్షరదర్బార్, భూపాలపల్లి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం భూపాలపల్లి జిల్లాకు రానున్నారు. ఉదయం 11 గంటలకు ఆయన గోరికొత్తపల్లి మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చేరుకుంటారు. ఇక్కడ నిర్మాణం పూర్తి చేసుకున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తారు. అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరు నగర్ చేరుకుంటారు. మంజూర్ నగర్ వద్ద 8 ఇంక్లైన్ రోడ్ లో మంజూరు నగర్, చిట్యాల మండలంలోని నవాబుపేట, గణపురం మండలంలోని ధర్మరావుపేట 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. తర్వాత మధ్యాహ్నం ఇక్కడ జరిగే సభలో డిప్యూటీ సీఎం పాల్గొంటారు. లంచ్ తర్వాత మధ్యాహ్నం రెండున్నర నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కేటీపీపీ గెస్ట్ హౌస్ లో సింగరేణి ప్రాజెక్టులపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహిస్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా పర్యటనకు ఏర్పాట్లు జరిగాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర అధికారులతో కలిసి సోమవారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు.

# పేదల ఆత్మగౌరవ ప్రతీక సొంతిల్లు

- **రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి సురేఖ**
- **లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాల పంపిణీ**
- **పాల్గొన్న నగర మేయర్, కలెక్టర్, బల్దియా కమిషనర్, మాజీ ఎమ్మెల్సీ**



అక్షరదర్బార్, వరంగల్: పేదవారి ఆత్మగౌరవ ప్రతిక సొంత ఇల్లు అని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ ఓ సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఉత్తర్వుల జారీ చేసే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు అందిస్తామని పేదవారికి అందజేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద బిడ్డకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ కలలను సాకారం చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇల్లు మంజూరు చేస్తామని, పథకం అమలులో ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి పేదవానికి ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. వరంగల్ పట్టణంలో లెనిన్ నగర్, బీఆర్ నగర్ తదితర స్లమ్ ఏరియాల్లో గుడిసెలలో నివసిస్తున్న పేదవారికి పట్టాలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు స్వీకరించిన లబ్ధిదారులు వచ్చే పది రోజుల్లోగా ఇండ్ల నిర్మాణ పనులకు గ్రౌండింగ్ చేయాలని సూచించారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ, పోశాల పద్మ, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, గుండు చందనపూర్ణ చందర్, ఓని స్వర్ణ లత, ఫుర్కాన్, బాల్నే సురేష్, బస్వరాజు కుమార స్వామి, సురేష్ జోషి, ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామిరెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఆర్డీవో సత్య పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 30 సార్లైనా విచారణకు వస్తా!

- **అరెస్టు చేసినా వెనుదిరిగేది లేదు..**
- **జైలుకు వెళ్లాల్సినా వెనుకాడం..**
- **హామీల అమలు చేతకాకనే బీఆర్ఎస్ నేతలపై కేసులు**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
- **ఏసీబీ విచారణ సందర్భంగా మీడియా సమావేశం**



**అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి:**

'భారత చట్టాలపై నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంది. ఫార్ములా ఈ రేస్ కేసులో మూడు సార్లు కాదు.. 30 సార్లైనా విచారణకు హాజరవుతా. విచారణలో నిజమే చెప్తా. నన్ను అన్యాయంగా అరెస్టు చేస్తరు కావొచ్చు. అయినా.. వెనక్కి తగ్గ. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పోరాడటమే మా తప్పయితే.. అది మళ్లీ మళ్లీ చేస్తా' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఏసీబీ విచారణకు హాజరయ్యే ముందు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో బీఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెడుతున్నదని, అయినప్పటికీ ప్రశ్నించడం మానుకోమని తేల్చిచెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్రావును కాళేశ్వరం విచారణ పేరుతో మానసికంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని, తద్వారా రాక్షసానందం పొందుతున్నారన్నారు. తప్పుడు కేసులు తమను భయపెట్టలేవని, కేసుల్లో తాను అరెస్టయినా భయపడనని తెలిపారు. సీఎం రేవంత్రెడ్డి తాను ఏసీబీ కేసులు ఎదుర్కొంటున్నామని, ఈ రేస్ కేసులో తాను, ఓటుకు నోటు కేసులో సీఎం నిందితుడన్నారు. తన కేసు విషయంలో ప్రజల సమక్షంలో లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమని, సీఎంకు దమ్ముంటే ఆయన కూడా లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. అవసరమైతే తాను జైలుకు వెళ్లేందుకైనా సిద్ధమని, ప్రజల కోసం ఒక్కసారి కాదు.. వందసార్లైనా జైలుకు వెళ్తానన్నారు.

**- హామీల అమలు చేతకాకనే..**

కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తున్నదని కేటీఆర్ దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తేల్చకుండానే సర్కార్ ఎన్నికలకు వెళ్తుందని మండిపడ్డారు. రైతుభరోసాను ఎన్నికలకు వాడుకోబోతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ తోడు దొంగలని, రెండు పార్టీలు కూడగట్టుకుని బీఆర్ఎస్ ను అధోగతి పాలు చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు.

**- 8 గంటలపాటు విచారణ..**

ఫార్ములా ఈ కేసులో ఉదయం 11:30 గంటలకు ప్రారంభమైన విచారణ సుమారు ఎనిమిది గంటల పాటు సాగింది. ఏసీబీ అధికారులు ఈ నిర్వహణ సంస్థకు నిధుల మళ్లింపు, ఎవరెవరి ప్రమేయంతో నిధులు జమ చేశారు? అనే అంశాలపై సుదీర్ఘంగా విచారించినట్లు తెలిసింది. అవసరమైతే మరోసారి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు సూచించినట్లు తెలిసింది. విచారణ అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకోగా, పార్టీ శ్రేణులు పటాకులు పేల్చి సంబురాలు చేశారు.

# మరిపెడలో డ్రగ్ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

**- అక్షర్‌దర్బార్ కథనానికి స్పందన**



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో కొనసాగుతున్న మెడికల్ దుకాణదారుల దందాపై శనివారం 'అక్షర దర్బార్' పత్రికలో 'మరిపెడలో మెడికల్ మాఫియా' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లావైద్యారోగ్యశాఖలో కదలిక వచ్చింది. సోమవారం ఈ మేరకు మహబూబాబాద్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉమారాణి మరిపెడ మండల కేంద్రంలో పలు మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. అయితే.. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కొన్ని షాపులనే తనిఖీ చేశారని, నిబంధనలు పాటించడం లేదనే షాపుల యాజమానుల జోలికి ఆమె వెళ్లలేదని స్థానికంగా వార్తలు వినిపిస్తున్నాయి. ప్రతి షాపును తనిఖీ చేసి ఉంటే బాగుండేదనే అభిప్రాయం స్థానిక ప్రజానీకం నుంచి వ్యక్తమవుతున్నది.

# నూతన దంపతులను ఆశీర్వదించిన 'సోదా'

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన మహమ్మద్ అంజద్ పాషా - సహనసుల్తానాల విందు పరకాల పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ లో జరగగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వారితో పాటు మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, సమన్వయ కమిటీ సభ్యులు ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.







# భట్టి రాకకు సన్నాహాలు

- మంగళవారం భూపాలపల్లి జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన
- ఎమ్మెల్యే జీఎస్సాఆర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

అక్షరదర్బార్, భూపాలపల్లి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం భూపాలపల్లి జిల్లాకు రానున్నారు. ఉదయం 11 గంటలకు ఆయన గోరికొత్తపల్లి మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చేరుకుంటారు. ఇక్కడ నిర్మాణం పూర్తి చేసుకున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తారు. అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరు నగర్ చేరుకుంటారు. మంజూర్ నగర్ వద్ద 8 ఇంక్లైన్ రోడ్ లో మంజూరు నగర్, చిట్యాల మండలంలోని నవాబుపేట, గణపురం మండలంలోని ధర్మరావుపేట 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. తర్వాత మధ్యాహ్నం ఇక్కడ జరిగే సభలో డిప్యూటీ సీఎం పాల్గొంటారు. లంచ్ తర్వాత మధ్యాహ్నం రెండున్నర నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కేటీపీపీ గెస్ట్ హౌస్ లో సింగరేణి ప్రాజెక్టులపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహిస్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా పర్యటనకు ఏర్పాట్లు జరిగాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర అధికారులతో కలిసి సోమవారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు.

# పేదల ఆత్మగౌరవ ప్రతీక సొంతిల్లు

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి సురేఖ
- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాల పంపిణీ
- పాల్గొన్న నగర మేయర్, కలెక్టర్, బల్దియా కమిషనర్, మాజీ ఎమ్మెల్సీ



అక్షరదర్బార్, వరంగల్: పేదవారి ఆత్మగౌరవ ప్రతిక సొంత ఇల్లు అని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ ఓ సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఉత్తర్వుల జారీ చేసే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు అందిస్తామని పేదవారికి అందజేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద బిడ్డకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ కలలను సాకారం చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇల్లు మంజూరు చేస్తామని, పథకం అమలులో ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి పేదవానికి ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. వరంగల్ పట్టణంలో లెనిన్ నగర్, బీఆర్ నగర్ తదితర స్లమ్ ఏరియాల్లో గుడిసెలలో నివసిస్తున్న పేదవారికి పట్టాలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు స్వీకరించిన లబ్ధిదారులు వచ్చే పది రోజుల్లోగా ఇండ్ల నిర్మాణ పనులకు గ్రౌండింగ్ చేయాలని సూచించారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారా ణి, కార్పొరేటర్లు వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ, పోశాల పద్మ, కావేటి కవిత, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, గుండు చం దన పూర్ణ చందర్, ఓని స్వర్ణ లత, ఫుర్కాన్, బాల్నే సురేష్, బస్వరాజు కుమార స్వామి, సురేష్ జోషి, ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామిరెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఆర్డీవో సత్య పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 30 సార్లైనా విచారణకు వస్తా!

- అరెస్టు చేసినా వెనుదిరిగేది లేదు..
- జైలుకు వెళ్లాల్సినా వెనుకాడం..
- హామీల అమలు చేతకాకనే బీఆర్ఎస్ నేతలపై కేసులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఏసీబీ విచారణ సందర్భంగా మీడియా సమావేశం



**అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి:**

'భారత చట్టాలపై నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంది. ఫార్ములా ఈ రేస్ కేసులో మూడు సార్లు కాదు.. 30 సార్లైనా విచారణకు హాజరవుతా. విచారణలో నిజమే చెప్తా. నన్ను అన్యాయంగా అరెస్టు చేస్తరు కావొచ్చు. అయినా.. వెనక్కి తగ్గ. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పోరాడటమే మా తప్పయితే.. అది మళ్లీ మళ్లీ చేస్తా' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఏసీబీ విచారణకు హాజరయ్యే ముందు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో బీఆర్ఎస్ నేతలను ఇబ్బంది పెడుతున్నదని, అయినప్పటికీ ప్రశ్నించడం మానుకోమని తేల్చిచెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్రావును కాళేశ్వరం విచారణ పేరుతో మానసికంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని, తద్వారా రాక్షసానందం పొందుతున్నారన్నారు. తప్పుడు కేసులు తమను భయపెట్టలేవని, కేసుల్లో తాను అరెస్టయినా భయపడనని తెలిపారు. సీఎం రేవంత్రెడ్డి తాను ఏసీబీ కేసులు ఎదుర్కొంటున్నామని, ఈ రేస్ కేసులో తాను, ఓటుకు నోటు కేసులో సీఎం నిందితుడన్నారు. తన కేసు విషయంలో ప్రజల సమక్షంలో లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమని, సీఎంకు దమ్ముంటే ఆయన కూడా లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. అవసరమైతే తాను జైలుకు వెళ్లేందుకైనా సిద్ధమని, ప్రజల కోసం ఒక్కసారి కాదు.. వందసార్లైనా జైలుకు వెళ్తానన్నారు.

**- హామీల అమలు చేతకాకనే..**

కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తున్నదని కేటీఆర్ దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తేల్చకుండానే సర్కార్ ఎన్నికలకు వెళ్తుందని మండిపడ్డారు. రైతుభరోసాను ఎన్నికలకు వాడుకోబోతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ తోడు దొంగలని, రెండు పార్టీలు కూడగట్టుకుని బీఆర్ఎస్ ను అధోగతి పాలు చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు.

**- 8 గంటలపాటు విచారణ..**

ఫార్మ్ములా ఈ కేసులో ఉదయం 11:30 గంటలకు ప్రారంభమైన విచారణ సుమారు ఎనిమిది గంటల పాటు సాగింది. ఏసీబీ అధికారులు ఈ నిర్వహణ సంస్థకు నిధుల మళ్లింపు, ఎవరెవరి ప్రమేయంతో నిధులు జమ చేశారు? అనే అంశాలపై సుదీర్ఘంగా విచారించినట్లు తెలిసింది. అవసరమైతే మరోసారి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు సూచించినట్లు తెలిసింది. విచారణ అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకోగా, పార్టీ శ్రేణులు పటాకులు పేల్చి సంబురాలు చేశారు.